భాస్కర్‌కు బీఆర్ఎస్‌లో కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

బీఆర్ఎస్‌లోకి చేరిన బీఎస్పీ ఇన్‌చార్జి

- కండువాకప్పి ఆహ్వానించిన ఆర్ఎస్పీ

వెల్దండ, మార్చి 27 : బీఎస్పీ మండల ఇన్‌చార్జి దొబ్బల భాస్కర్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని చౌదర్‌పల్లికి చెందిన భాస్కర్ గత12 ఏండ్లుగా బీఎస్పీలో క్రియాశీల కార్యకర్తగా పని చేస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌తోనే సమన్యాయం

కొల్లాపూర్ రూరల్, మార్చి 27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ తోనే బహుజనులకు సమన్యాయం జరుగుతుందని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పరమల ప్రకాశ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. అందుకే ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బాటలో నడిచేందుకు బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

అధికారం కోసమే ఆరు గ్యారెంటీ పథకాలు

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

అచ్చంపేటటౌన్, మార్చి 27: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని ప్రజలను మోసగించి రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కుంచుకుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పి.రాములు అన్నారు. అచ్చంపేట పట్టణంలో బుధవారం నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలను ప్రలోభపెట్టి అధికారంలోకి వచ్చాక పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేక పోతున్నదని ఎద్దేవాచేశారు. తన రాజకీయ ప్రస్థానంలో అచ్చంపేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకే తన కుమారుడు భరత్ ప్రసాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని మీ రంతా ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఇద్దరు ఆదర్శమని అందులో ఒకరు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్, మరొకరు మానాన్నేనన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కట్టా సుధాకర్ రెడ్డి, సోలంకి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి నరేందర్ రావు, నాయకులు పల్స గోపాల్ యాదవ్, మండికారి బాలాజీ, మంగ్యానాయక్, రేణయ్య పాల్గొన్నారు.

సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీరాములు

ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

కల్వకుర్తి, మార్చి 27 : అధికారం చేపట్టిన మూడునెలల కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని బీఆర్ఎస్ మండల నాయకులు దారమోని గణేశ్ అన్నారు.నెరవేర్చలేని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టనున్నారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టి 100 రోజులు గడిచాయని, ఇప్పటివరకు నాలుగు ఎకరాల వరకు కూడా రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయలేదని దుయ్యబట్టారు. మంత్రులు మాత్రంతలో విధంగా మాట్లాడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రైతు బంధుకు చరమ గీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం

కుట్ర పన్నుతుందని, అలాగే రుణ మాఫీ కూడా చేయకుండా కుంటి సాకులు వెతుకుతుందని గణేశ్ ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, AT: KALWAKURTHY
E.P. NO. 1 OF 2023
IN
O.S. NO. 529 OF 2021
Between:
G. Radha Rani & Others.
... Decree Holders.
And
Alivelu & Another
... Judgment Debtors
To,
1. Pasula Chandrahas Reddy, S/o. Madhusudan, Aged about 19 years, Occ: Student, R/o. H.No. 19-113 (old 6-82) Sarvodaya Colony, Kalwakurthy, Nagarkurnool District.
T.S. ...Judgment Debtor No.2
Take Notice that the Decree Holders herein have filed the above Execution Petition against you vide E.P. No.1 of 2023 and the said E.P is posted on 10.04.2024 before the Hon'ble Prl. Junior Civil Judge, At: Kalwakurthy for your appearance. You are hereby informed to appear before the court of the Hon'ble Prl. Junior civil Judge, Nagarkurnool District, At: Kalwakurthy on 10.04.2024 at 10.30 A.M., either in person or through your counsel. Failing which the matter will be decided on merits.
"BY ORDER OF THE HON'BLE COURT"
Sd/- **D. Vidya Sagar,** Advocate.
3-6-369/A/10, 2nd Floor, Street No.1, Himayathnagar, Hyd-29

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Karuvanga Village కి చెందిన Lingavarjula Ramakrishna Sharma S/o L. Prabhakar Sharma, aged 42 years, Occ: Purohith, R/o H.No.1-119, Karuvanga Village, Telkapally Mandal, Nagarkurnool Dist., - **Applicant/ borrower.Property holder,** L.Pavani W/o Lingavarjula Ramakrishna Sharma, aged 35 years, Occ: House wife, R/o H.No.1-119, Karuvanga Village, Telkapally Mandal, Nagarkurnool Dist., **Co-applicant,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సును (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential house Plot No.22 total extent 160 Sq.Yards in Sy.No.8/1 situated within the limits of Uyyalawada Village, Nagarkurnool Mandal & Dist., **Bounded by: East :** 18ft. Road, **West:** Plot No.15, **North:** Plot No.23, **South:** Plot No.21
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
DOCUMENT MISSING
I, **M.A.AZEEM SIDDIQUI** S/o **M.A.HAFEEZ SIDDIQUI,** age 43 years, occ: Business, R/o 1-4-134/a3, Bayamma Thota, Mahabubnagar has lost **document No. 1671/1992 of plot No. 69, 200 Sq.yrds Survey No 288** situated at Jadcherla Village, Mahabubnagar while traveling Mahabubnagar to Jadcherla on **20-03-2023** if anyone found please call **M.A.Azeem Siddiqui, Cell: 8019999951**
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పకడ్బందీగా ఏర్పాట్లు

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్
- నేడు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు

అచ్చంపేటటౌన్, మార్చి 27: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలికి బుధవారం జరుగనున్న ఉప ఎన్నిక ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ఉప ఎన్నిక నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఆర్వోలు, నోడల్ అధికారులు సమన్వయంతో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మాధవి, తాసీల్దార్ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రం కలెక్టర్ సందర్శన

నాగర్‌కర్నూల్, మార్చి 27: నాగర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పైకా భవనంలో ఏర్పాటు చేసిన శాసన మండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఉదయ్‌కుమార్ సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో 101 మంది ఓటర్లు బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సురేశ్, తాసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 27: స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికకు కొల్లాపూర్ పోలింగ్ కేంద్రంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం జరుగనున్న ఈ ఎన్నికల్లో కొల్లాపూర్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 67 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అందుకుగాను స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో రూం నెంబర్ 5లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్డీవో, సీఐలు పోలింగ్ కేంద్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని పోలింగ్ సజావుగా జరిగేందుకు భద్రతా ఏర్పాట్లు చేశారు.

భేరసారాలు

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తక్కువ సంఖ్యలో ఉండడంతో మంత్రిస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీలకు చెందిన సభ్యులతో భేరసారాలు కొనసాగుతున్నట్లు సమాచారం.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

కల్వకుర్తి రూరల్, మార్చి 27 : గురువారం నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలోని కల్వకుర్తి మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, కల్వకుర్తి మండలం, వెల్దండ, వంగూరు, చారకొండ, ఊర్కొండ మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎమ్మెల్యే, ఎంపీలు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి డివిజన్ పరిధిలోని మండలాల వారీగా 72 మందికి ఐడీ కార్డులను జారీచేసినట్లు అధికారులు తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చేవారు తప్పనిసరిగా ఐడీ కార్డుతో పోలింగ్ కేంద్రానికి రావాలన్నారు. పోలింగ్ కేంద్రంలో వసతులను నాగర్‌కర్నూల్ జెడ్పీ సీఈవో దేవసహాయం సందర్శించి పర్యవేక్షించారు. ఓటు వేయడానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి ఆర్డీవో శ్రీను తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట్రాములు తదితరులున్నారు.

ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో నాగరాజు

కల్వకుర్తిలో జూనియర్ కళాశాలలో వసతులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో



నాగర్‌కర్నూల్‌లోపోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నర్సరీల్లో మొక్కలు ఎండకుండా చూడాలి

తాడూరు, మార్చి 27 : నర్సరిలోని మొక్కలు ఎండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీవో చిన్న ఓబులేశ్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంతో పాటు మండలంలోని ఇంద్రకల్ గ్రామంలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రోజు రోజుకు ఎండల తీవ్రత అధికమవుతున్న మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో జ్యోతి, ఏపీవో చంద్ర సిద్దార్థ తదితరులు ఉన్నారు.

బకాయిలు చెల్లిస్తేనే కొత్త వారికి రుణాలు

కోడేరు, మార్చి 27: పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని సింగిల్‌విండో చైర్మన్ చిన్నారెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడుతూ కోడేరు వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా తీసుకున్న స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను వసూళ్లు చేయాలని సూచించారు. రైతులు రుణాల వాయిదాలు క్రమం తప్పకుండా చెల్లిస్తేనే కొత్త రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేస్తామన్నారు.అదేవిధంగా 2023-24 ఏడాదికి సంబంధించిన జమ ఖర్చులను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 2024-25 సంవత్సరానికి గానూ అంచనా బడ్జెట్‌ను మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదించారు. కార్యక్రమంలో విండో వైస్‌చైర్మన్ శివుడు, డైరెక్టర్లు నర్సింహారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

పెంట్లవెల్లి, మార్చి 27 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చి మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని పెంట్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతును రాజును చేయాలనే ఏకైక లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని దిగ్విజయంగా అమలు చేసిందన్నారు. ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతుల నడ్డి విరిచిందన్నారు. అప్పు చేసి సాగుచేసిన పంటకు నీరు అందక ఎండిపోంతుంటే చూసి తట్టు కోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులకిచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసి, సాగునీరు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు సత్యనారాయణ, శేఖర్‌యాదవ్, బాలరాజు, రాముడు, సురేందర్ గౌడ్, నాగన్నగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ వర్ధ రామయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌దే విజయం

వంగూరు, మార్చి 27 : నేడు నిర్వహించనున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని స్థానికసంస్థల ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి గెలవాలని చూస్తుందన్నారు. ఎన్నికుట్రలు చేసినా బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు.

ప్రతి చిన్నారికీ వ్యాక్సినేషన్ చేయించాలి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్
- ఉయ్యాలవాడ సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

నాగర్‌కర్నూల్, మార్చి 27: అర్హులైన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్ సూ చించారు. బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడలోని సబ్‌సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ముందుగా సేకరించిన వివరాల అధారంగా వ్యాక్సినేషన్ చి న్నారులందరికీ వేశామా లేదా అనేది గుర్తించాలన్నారు. వ్యాక్సిన్ నమోదు వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సబ్‌సెంటర్‌లో చిన్నారుల బరువును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎన్ఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో చిన్నారుల బరువు చూస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్

కల్వకుర్తిలో

కల్వకుర్తి రూరల్, మార్చి 27 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామం ప్రతి చిన్నారికి వైద్య సిబ్బంది టీకాలను అందించాలని డీఐవో రవికుమార్ సూచించారు. బుధవారం మండలంలోని రఘుపతిపేటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం రోగులకు అందించే వైద్య సేవలు, చిన్నారులకు అందించే వైద్యసేవల పైన ఆరా తీశారు. ప్రభుత్వం సూచించిన విధంగా చిన్నారులకు సకాలంలో టీకాలను అందించి వారిలో రోగ నిరోధకశక్తిని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రజిత, కుమార్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట, మార్చి 27 : రోగులకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు వైద్య సిబ్బందికి సూచించారు. ఇటీవల స్థానిక ఎంపీపీ పీహెచ్‌సీని సందర్శించగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన బుధవారం ఆయన తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, పీహెచ్‌సీలో జరుగుతున్న ప్రసవాలు, ఇతర చికిత్సలను ఆయన పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పీహెచ్‌సీకి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో తిమ్మాజిపేట, బిజినేపల్లి, లింగాల పీహెచ్‌సీలలో కాన్పులు లక్ష్యానికి అనుగుణంగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఉపకేంద్రాల్లో రోజువారి చికిత్సలు క్రమం తప్పకుండా జరగాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌస్, బాటరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అడవులపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 27: ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం అడువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ శరత్ చంద్రారెడ్డి అనుమతితో విద్యార్థులు కొల్లాపూర్ పట్టణ సమీపంలోని ఎకో పార్క్‌ను సందర్శించారు. ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు వాచ్‌టవర్, వ్యూపాయింట్ వద్ద ప్రకృతి సహజ సంపదలో అడువుల పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, అధ్యాపకులు రమేశ్‌కుమార్, కురుమయ్య, మౌనిక పాల్గొన్నారు.

ఈత వనం, ద్విచక్రవాహనం దగ్ధం

దగ్ధమైన ద్విచక్ర వాహనం

అచ్చంపేట రూరల్, మార్చి 27: మండలంలోని చౌటపల్లి గ్రామ శివారులోని ఈత వనం అందులో నిలిపిన బైక్ దగ్ధమైన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. బాధితుల కథనం మేరకు చౌటపల్లి శివారులో రైతు మధుగౌడ్ 4ఎకరాల్లో ఈతచెట్లు పెంచి జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా ఈత వనాన్ని నల్లగొండ జిల్లాకు చెందిన దశరథం 5 నెలలకు గాను రూ.90 వేలకు కౌ లుకు తీసుకొని కల్లు గీసి విక్రయించుకుంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు ఈత చెట్లతో పాటు దశరథంకు చెందిన బైక్‌కు నిప్పు పెట్టారన్నారు. దీంతో ఈత చెట్లతో పాటు బైక్ దగ్ధమైందని తెలిపారు. దాదాపు రూ.2లక్షలవరకు నష్టం వాటిల్లినట్లు తెలిపా రు. కాగా గతంలో కూడా రెండు మార్లు ఈత వనం దగ్ధం కాగా ప్రమాదవశాత్తు జరిగిందని భావించామని కానీ అప్పుడు కూడా కావాలనే నిప్పుపెట్టి ఉంటారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

నాగర్‌కర్నూల్, మార్చి 27: పట్టణంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి కోఆర్డినేటర్ సునీత పీవోఎస్‌హెచ్ చట్టం 2013పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో వేధింపులకు గురైనపుడు సంబంధిత కమిటీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతకు ముందు లైంగిక వేధింపుల చట్టం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ, అధ్యాపకులు రమ్య, శైలజ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పనుల పరిశీలన

అమ్రాబాద్, మార్చి 27: మండలంలోని కుమ్మరోనిపల్లిలో చేస్తున్నట్లు ఉపాధిహామీ పనులను బుధవారం ఎంపీడీవో మోహన్‌లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూలీలకు వివరించారు. అదే విధంగా నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండకుండా సకాలంలో నీరు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయనవెంట ఎంపీవో వెంకటయ్య, కార్యదర్శులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

లింగాల,మార్చి 27: వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వ హించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్వరలో జరగనున్న సామాజిక తనిఖీ బృందానికి అ న్ని రికార్డులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎం పీవో కర్ణానాయక్,ఏపీవో హిమాంఅలీ,ఈసీ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి

వంగూరు మార్చి 27 : ప్రతి గ్రామం నుంచి ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో విజయభాస్కర్ ఉపాధి సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. సమీక్షలోఎంపీవో కృష్ణయ్యనాయక్, ఏపీవో శివశంకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

తాడూరు, మార్చి 27 : మండలంలోని సిర్సవాడ గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ